ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
బుధవారం | 18 ఫిబ్రవరి, 2026 | పేజీలు : 06

## మున్సిపల్ వైస్ చైర్మన్‌ను సన్మానించిన సిపిఐ నాయకులు



**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మున్సిపాలిటీకి వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన 8వ వార్డు కౌన్సిలర్ భూత రాజు దశరథను మంగళవారం చండూరు సిపిఐ మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ పార్టీ నాయకులతో కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చండూరు మండల సహాయ కారాదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు, మండల కార్యవర్గ సభ్యుడు దోటి వెంకన్న, ప్రజాపక్షం రిపోర్టర్ కర్నాటి వెంకటేశం , తలారి ముత్తయ్య , చెరుకు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న 'ఆలేరు పులి'

### బీర్ల ఐలయ్యపై రేవంత్ రెడ్డి ప్రశంసల జల్లు

### యాదాద్రిలో క్లీన్ స్వీప్.. ముఖ్యమంత్రికి అంకితం ఇచ్చిన ప్రభుత్వ విప్

### ఘనంగా అభినందించిన సిఎం రేవంత్ రెడ్డి



**ప్రజాపక్షం/యాదాద్రి :** రాజకీయాల్లో ఇచ్చిన మాట గెలిచింది. యాదాద్రి భువనగిరి జిల్లా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించి, ఆ విజయాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కానుకగా ఇస్తానన్న తన శపథాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నెరవేర్చుకున్నారు. ఈ అద్భుత విజయంపై హర్షం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, సచివాలయంలో ఐలయ్యను ఆలేరు పులి' అంటూ ప్రత్యేకంగా అభినందించారు. 'జిల్లాలో పార్టీని బలోపేతం చేయడంలో బీర్ల ఐలయ్య కృషి అనన్య సామాన్యం. ఆయన నాయకత్వంలో మున్సిపాలిటీలు అభివృద్ధి పథంలో నడవాలి' అని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

**అప్పగించిన బాధ్యత.. అమోఘమైన విజయం..**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట, ఆలేరు, మోత్కూరు, భువనగిరి, పోచంపల్లి, చౌటుప్పల్ తో పాటు జనగామ మున్సిపాలిటీ బాధ్యతలను భుజాన వేసుకున్న బీర్ల ఐలయ్య, క్షేత్రస్థాయిలో వ్యూహరచన చేసి అత్యధిక మెజారిటీతో కౌన్సిలర్లను గెలిపించి అన్ని మున్సిపాలిటీలు హస్తగతం కావడానికి దోహదపడ్డారు. అదేవిధంగా చైర్మన్, వైస్ చైర్మన్ సంబంధించిన క్యాంపు బాధ్యతలను దగ్గరుండి పర్యవేక్షించారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు ఎంపీలను సమన్వయం చేసుకొని చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక తెలిసిన కౌన్సిలర్లతో ఏకాభిప్రాయం తీసుకురావడంతో పాటు అన్ని రాజకీయ సమీకరణలు చేసి సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారు. సోమవారం జిల్లాలోని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేసి కార్యకర్తల్లో కొత్త జోష్ ఉత్సాహాన్ని నింపారు. మున్సిపల్ ఎన్నికల్లో సాధించిన విజయాలను ముఖ్యమంత్రికి అంకితం ఇవ్వడం జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్గా మారింది. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రిని కలిసిన సందర్భంగా, రేవంత్ రెడ్డి ఐలయ్య పనితీరును ప్రశంసించారు.

**అభివృద్ధి బాటలో మున్సిపాలిటీలు..**

ముఖ్యమంత్రి అభినందనలకు కృతజ్ఞతలు తెలుపుతూ, బీర్ల ఐలయ్య జిల్లా అభివృద్ధి కోసం పలు విన్నపాలు చేశారు. ఆలేరు, జనగామ మున్సిపాలిటీల సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు. యాదగిరిగుట్ట, ఆలేరు పట్టణాలను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఐలయ్య అభినందనలు అందుకోవడంపై ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పట్టు బిగించడం వెనుక ఐలయ్య పట్టుదల స్పష్టంగా కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం

# బలమైన ఉద్యమాలు

### ముగిసిన ఎఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలు

**ప్రజాపక్షం/హాలియా:** విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం జిల్లాలో బలమైన ఉద్యమాలు నిర్వహించి సంఘాన్ని మరింత పటిష్టం చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ పిలుపునిచ్చారు. హాలియా పట్టణంలో రెండు రోజులపాటు నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా 24వ మహాసభలుమంగళవారంతో ముగిశాయి.ఈసందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ ఈనెల 18,19,20 తేదీలలో నిజామాబాద్ పట్టణ కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర నాలుగవ మహాసభలు జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఏఐఎస్ఎఫ్ జిల్లా నూతన ఆఫీస్ బేరర్స్‌ను ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్ష,కార్యదర్శులుగా వలమల్ల ఆంజనేయులు,ముదిగొండ మురళీకృష్ణ, ఉపాధ్యక్షులుగా వట్టేపు శివ కుమార్,గాదెపాక సూర్య తేజ,జిల్లా యశ్వంత్,సహాయ కార్యదర్శులుగా రామావత్ శోభన్ బాబు,బాసవాడ శైలజ, కోశాధికారిగా గోపగాని ఉదయ్‌లతో పాటు 25 మందితో జిల్లా సమితిని ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈసమావేశంలో పలు తీర్మానాలు చేపట్టినట్టు ఆయన తెలిపారు. వాటిలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ అభివృద్ధి కోసం వెయ్యి కోట్ల నిధులు కేటాయించాల కోరారు. యూనివర్సిటీలో అన్ని రకాల కోర్సులు ప్రవేశపెట్టాలి డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి తెలిపారు.ప్రభుత్వ ఎస్సి,ఎస్టి,బీసీహాస్టల్స్ కి సొంత భవనాలు నిర్మించి,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని కార్పొరేట్ విద్యాసంస్థలను నియంత్రించాలని కోరారు.డ్రగ్స్,మద్యపానంని అరికట్టాలని.నల్లగొండ,నాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేసి,అన్ని కోర్సుల ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్ షిప్‌లు,ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ అరికట్టాలని అనుమతులు లేని ప్రైవేటు పాఠశాలలను రద్దు చేయాలని సూచించారు.



# జనగామ 'హస్త'గతం..

### చామల, ఐలయ్యలకు సిఎం రేవంత్ శెభాష్!

### మాట నిలబెట్టుకున్న భువనగిరి సైన్యం: ఆరు మున్సిపాలిటీలు కాంగ్రెస్ పరం



**ప్రజాపక్షం/యాదాద్రి :** జనగామ మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సచివాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన జనగామ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి, పురపీఠాన్ని దక్కించుకున్న నేపథ్యంలో వారు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జనగామ మున్సిపాలిటీలో హస్తం జెండా ఎగురవేసి, చైర్మన్ పదవిని పార్టీకి కానుకగా ఇచ్చినందుకు సీఎం వారికి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

వ్యూహం ఫలించింది.. చక్రం తిరిగింది!

జనగామ మున్సిపాలిటీలో నెలకొన్న రాజకీయ ఉత్కంఠకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తనదైన శైలిలో ముగింపు పలికారు. అబ్జర్వర్‌గా బాధ్యతలు చేపట్టిన బీర్ల ఐలయ్యతో కలిసి, అత్యంత చాకచక్యంగా పావులు కదిపి జనగామ పీఠాన్ని 'హస్త'గతం చేసుకున్నారు. ముఖ్యమంత్రి నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ప్రత్యర్థుల ఎత్తుగడలను చిత్తు చేస్తూ విజయం సాధించడంపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఎంపీ చామల వేసిన వ్యూహాత్మక అడుగులు పార్టీలో చర్చనీయాంశంగా మారాయి.

భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఆరు మున్సిపాలిటీలతో పాటు జనగామ మున్సిపాలిటీని కూడా గెలిపించి రేవంత్ రెడ్డికి కానుకగా ఇస్తామన్న మాటను ఎంపీ చామల, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నిలబెట్టుకున్నారు. ముఖ్యంగా జనగామ మున్సిపల్ అబ్జార్వర్‌గా బాధ్యతలు చేపట్టిన బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు అత్యంత వ్యూహాత్మకంగా చక్రం తిప్పి, ప్రత్యర్థుల ఎత్తుగడలను చిత్తు చేస్తూ మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని కాంగ్రెస్ వశం చేశారు. ఈ గెలుపుపై ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. ఈ భేటీ సందర్భంగా నేతలు జనగామ మున్సిపాలిటీ అభివృద్ధిపై ముఖ్యమంత్రితో చర్చించారు. జనగామను రాష్ట్రంలోనే ఒక ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని, అందుకు కావాల్సిన ప్రత్యేక నిధులను కేటాయించాలని కోరారు. అలాగే ఆలేరు నియోజకవర్గంతో పాటు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల మౌలిక సదుపాయాల కల్పనపై విన్నవించగా, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. రాబోయే రోజుల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతామని ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

**మాట నిలబెట్టుకున్నాం: ఎంపీ చామల, బీర్ల ఐలయ్య**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలతో పాటు, జనగామ మున్సిపాలిటీని కూడా గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా ఇస్తామని గతంలోనే తాము మాట ఇచ్చామని, నేడు ఆ మాట నిలబెట్టుకోవడం సంతోషంగా ఉందని నేతలు పేర్కొన్నారు.

**అభివృద్ధికి సీఎం హామీ..** పార్టీ కోసం కష్టపడి అద్భుత విజయాన్ని అందించిన నేతలను అభినందించడమే కాకుండా, జనగామ మరియు భువనగిరి ప్రాంతాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్య బద్ధంగా సాధించిన ఈ విజయం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని ఈ సందర్భంగా నేతలు ముఖ్యమంత్రికి వివరించారు.

## మెళకువలు పాటించాలి

**ప్రజాపక్షం/అర్వపల్లి :** వన నర్సరీలో మొక్కల పెంపకంలో మెళుకువలు పాటించాలని రామన్నగూడెం గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న సూచించారు. మంగళవారం గ్రామంలోని వన నర్సరీని సందర్శించి ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లింగంపల్లి రవీందర్, పంచాయితీ కార్యదర్శి సుధాకర్, వార్డు సభ్యులు తవిటి సైదులు, సుజాత పాల్గొన్నారు.

## జెఈఈ మెయిన్స్‌లో ప్రతిభ



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ అసద్ షరీఫ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. ఇటీవల విడుదలైన జెఈఈ ఫలితాలలో అసద్ షరీఫ్‌కు 96.91 ఉత్తీర్ణత సాధించి ప్రతిభ కనబరచడంతో జూనియర్ కళాశాల అధ్యాపక బృందం అసద్ షరీఫ్‌కు సన్మానం చేశారు. గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చినందుకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అసద్ షరీఫ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం వల్లే ఈ విజయాన్ని సాధించానని తెలిపారు. అసద్ షరీఫ్ తల్లిదండ్రులకు సన్మానం చేశారు.

## జెఈఈ మెయిన్స్‌లో మెరిసిన గిరిజన విద్యార్థి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వెలువడిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో అడవిదేవులపల్లి మండలంలోని బంగారికుంటతండా గ్రామానికి చెందిన గిరిజన విద్యార్థి ప్రతిభ చాటి ఉత్తీర్ణత సాధించాడు. గ్రామానికి చెందిన కుర్ర నాగజ్యోతి దంపతుల కుమారుడు కుర్ర కృష్ణప్రసాద్ జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో 99.8106 పర్సంటైల్ సాధించాడు. పేద కుటుంబానికి చెందిన కుర్ర కృష్ణప్రసాద్ జేఈఈ మెయిన్స్‌లో అత్యుత్తమ ప్రతిభ చాటడం పట్ల మాజీ ఎంపీటీసీ కుర్ర కాంతికృష్ణకాంత్, మాజీ సర్పంచ్ కుర్ర శ్రీను, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## సిద్దార్థ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్దార్థ పుట్టిన రోజు వేడుకలు పట్టణంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోత భాస్కర్‌రావు తన తనయుడు నల్లమోతు సిద్దార్థకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి సిద్దార్థకు తినిపించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు రక్తదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ దినేష్, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ అభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ మున్సిపాలిటిలోని అన్ని వార్డులలో రాష్ట్రమంత్రివర్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మౌళిక వసతుల కల్పించి మున్సిపాలిటిని అభివృద్ధి చేస్తానని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్ అన్నారు. ప్రమాణ స్వీకారం చేసినతర్వాత మొదటిసారి 20 వార్డులో మున్సిపల్ ఇంజనీర్ వినోద్‌కుమార్, వాటర్ సప్లయ్ సిబ్బందితో కలిసి వార్డులోని వీధులలో పర్యటించారు. వార్డు ప్రజల నుండి సమస్యలను తెలుసుకుని సాధ్యమైనంత త్వరగా నీటి సమస్య, డ్రైనేజీ సమస్య, వీధిలైట్ల సమస్యను పరిష్కరించాలని అధికారులకు చెప్పారు. అదే విధంగా మున్సిపాలిటిలోని అన్ని వార్డులలో సమస్యలను సాధ్యమైనంత త్వరగా తెలుసుకుని పరిష్కారానికి ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పండ్ల హుస్సేన్, దొంతగాని జగన్, గండు అర్జున్, గుడెల్ల అంజి, రాంబాబు, మధుబాబు, బత్తిని కృష్ణ, కార్తీక్, గురుమూర్తి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువకులంతా ఒక్కటై...

### సొంత ఖర్చులతో పాఠశాలకు రంగుల కల



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** జన్మనిచ్చిన తల్లి, అక్షర జ్ఞానం అందించిన బడి, ప్రయోజకుడిగా మార్చిన గ్రామం ఇవి ప్రతి వ్యక్తి జీవితంలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. దీనిలో తమకు అక్షర జ్ఞానాన్ని అందించిన ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయుటకు పూనుకున్నారు మండల పరిధిలోని తాళ్ళఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన యువకులు. సమాజ సేవకులుగా మారి గ్రామంలోని దేవిరెడ్డి రాంరెడ్డి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి బాటలు వేశారు. పేద పిల్లలు చదివే పాఠశాలను మరింత అభివృద్ధి చేయుటకు చెయ్యి చెయ్యి కలిపి నేటి యువతకు ఆదర్శంగా నిలిచారు. గ్రామంలోని 20 మంది యువకులు ఏకమై పాఠశాలకు పెయింటింగ్ వేయించేందుకు గాను తమవంతుగా తలాకొంత డబ్బులు జమ చేసి సుమారు రూ.2లక్షలతో తరగతి గదులతో పాటు, పాఠశాల భవనానికి అందమైన రంగులు వేయించారు. తరగతి గదులపై విద్యార్థులకు ఉపయోగపడే రకరకాల అందమైన బొమ్మలను గీయించారు. యువకులు ఏకమై తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి సహకరించడంపట్ల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.

# కొత్త ఆరోగ్య పథకం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి



**పజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకురాదలచిన ఉద్యోగ ఆరోగ్య పథకం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు మూడ్ తిరుపతినాయక్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ దశరద్‌నాయక్, తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కొర్ర కృష్ణకాంత్‌నాయక్‌లు కోరారు. మంగళవారం వారు పట్టణంలో మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల వేతనం నుంచి 1.5శాతం బేసిక్‌లో ఈహెచ్‌ఎస్ పేరుతో కోత విధించి ఆరోగ్య నిధికి జమ చేస్తామని పేర్కొనడం సరైందికాదన్నారు. ఇప్పటికే ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతనం నుంచి మినహాయించి వారి జమ చేసిన జీపీఎఫ్, టీఎస్‌జీఎల్‌ఐలో జమ చేసిన నిదులను ప్రభుత్వాలు వినియోగించుకోని సకాలంలో విడుదల చేయపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం చేయాలనుకుంటే కొంత నగదును ప్రతి నెల వేతనంతో కలిపి ఇవ్వాలని కోరారు. ఉద్యోగులకు నష్టం కలిగించే ఆరోగ్య పథకం నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో ధీరావత్ ధర్మానాయక్, ఉద్యోగ సంఘాల నాయకులు భాషనాయక్, మక్లానాయక్, వెంకట్రాంనాయక్, సేవ్యానాయక్ పాల్గొన్నారు.

## వేతనాలను వెంటనే చెల్లించాలి

**ప్రజాపక్షం/ భూదాన్ పోచంపల్లి :** మండల పరిధిలోని గ్రామాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం జూనియర్ అసిస్టెంట్ చంద్రకళకు వినతి అందజేశారు. మండల వ్యాప్తంగా గ్రామాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు గత ఏడు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడు నెలలుగా వేతనాలు రాకుంటే కుటుంబాలు ఎలా గడుస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ప్రసాదం విష్ణు, సిఐటియు కన్వీనర్ మంచాల మధు, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కొమ్ము బాబు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** మున్సిపాలిటీలోని ముక్తాపూర్ 1వ వార్డ్‌కు చెందిన నోముల వెంకట్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇటీవల మృతి చెందారు. ఈ ఘటనతో తీవ్ర కలతలో ఉన్న కుటుంబానికి బీఆర్‌ఎస్ పార్టీ 1వ వార్డ్ ఇంచార్జి సన్న నర్సింహ యాదవ్ మంగళవారం రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. తాజాగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తను ఓటమి చెందినప్పటికీ, నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఆయన సేవా గుణానికి స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## ఫోన్‌పే చెల్లింపు డ్రామా....

### రూ. 25వేల సామాన్లతో పరారీ..!

### స్వామి మాలతో నమ్మకం కలిగించి కిరాణాషాపులో డిజిటల్ మోసం



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల కేంద్రమైన గరిడేపల్లిలో నకిలీ డిజిటల్ చెల్లింపు మోసం మంగళవారం వెలుగుచూసింది. పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ఓ కిరాణా షాపు వద్దకు కారులో ఇచ్చిన ఇద్దరు వ్యక్తులు స్వామి మాలలు వేసుకుని వినయంగా ప్రవర్తించి షాపు యాజమానిని నమ్మ బలికారు. బియ్యం, ఆయిల్ కిరాణ సామాన్లు సుమారు 25వేల రూపాయల విలువైన సామాన్లు తీసుకున్నారు. చివరగా మొత్తం నగదును ఫోన్‌ఫే ద్వారా చెల్లిస్తామని చెప్పిన వారు నకిలీ యాప్ సాయంతో ట్రాన్సక్షన్ పూర్తయినట్లు చూపించి వెంటనే కారులో పరారయ్యారు. ఖాతాను పరిశీలించిన షాపు యాజమానికి ఎలాంటి చెల్లింపు నమోదు కాలేదని తెలిసి షాక్‌కు గురయ్యారు. ఇటీవల కాలంలో ఫేక్ స్కాన్ షాట్లు, నకిలీ ట్రాన్సక్షన్ సందేశాలతో వ్యాపారులను టార్గెట్ చేస్తూ మోసగాళ్లు రెచ్చిపోతున్నారు. నమ్మకం కలిగించే వేషదారణలో, వినయపూర్వక ప్రవర్తనతో మోసాలకు పాల్పడుతున్న ఘటనలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. డిజిటల్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని పలువురు వ్యాపారస్తులు కోరుతున్నారు.

## ఆలేరు పట్టణాభివృద్ధికి కృషి చేస్తా



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు పట్టణాభివృద్ధికి కృషి చేస్తానని, తనను గెలిపించిన 7వ వార్డు ప్రజలకు రుణపడి ఉంటానని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్పర్సన్, బీజని బాలమణి భాస్కర్ అన్నారు. సోమవారం మున్సిపల్ చైర్మన్ పదవి ప్రమాణ స్వీకారం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ 7వ వార్డులో భారీ మేజారిటీతో గెలుపొందడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, రాష్ట్ర విమెన్ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, రాజకీయాల్లో తనకు ఆదర్శం అని వారి స్ఫూర్తితో ప్రజాసేవలో తన ముద్ర వేసుకుంటానని, ఈ గెలుపుతో తనపై మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు.

## బిసిలకు అవకాశం కల్పించడం పట్ల హర్షం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** జనరల్ స్థానాల్లో బీసీలకు మున్సిపల్ ఛైర్మన్‌లుగా పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు అవకాశం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మంగళవారం హైద్రాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. జనరల్ స్థానాల్లో కౌన్సిలర్లుగా, మున్సిపల్ ఛైర్మన్‌లుగా కాంగ్రెస్ టికెట్ కేటాయించి బీసీలకు పెద్ద ఎత్తున అవకాశం కల్పించిందన్నారు. జనరల్ స్థానమైన మిర్యాలగూడ మున్సిపాలిటీ ఛైర్మన్‌గా బీసీకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. 60శాతంకు పైగా మున్సిపల్ ఛైర్మన్‌లుగా గెలిచి చరిత్ర సృష్టించారని అన్నారు. జరగబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా బీసీలకు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బొల్లేపల్లి స్వామి, బీసీ విద్యార్థి సంఘం గోదా రవీందర్,నాగేందర్, శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/బీబీనగర్ :** భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి బీబీనగర్ చేరుకున్న యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి అఖండ జ్యోతికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, సర్పంచులు కొమ్మిరే శ్రీకాంత్, ఎరుకల జమున పాల్గొన్నారు.




# డాక్టర్ కృష్ణ కౌండిన్యకు సాహిత్యశ్రీ పురస్కారం

**ప్రజాపక్షం/రామన్నపేట :** అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళన్ ఆధ్వర్యంలో భోపాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ కవి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్యకు 'సాహిత్యశ్రీ' పురస్కారం ప్రదానం చేయడం జరిగింది. డాక్టర్ కృష్ణ కౌండిన్య చేస్తున్న సాహిత్య కృషికిగాను ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వీరేంద్ర సింగ్ చేతుల మీదుగా సాహిత్యశ్రీ పురస్కారాన్ని కౌండిన్యకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పద్మశ్రీ పురస్కారగ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య, కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బందితోపాటు సాహితీ మిత్ర మండలి ప్రధాన కార్యదర్శి బాసరాజు యాదగిరి, సృజన సాహితీ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్, డాక్టర్ సాగర్ల సత్తయ్యతో పాటు ఇతర కవులు, రచయితలు అభినందనలు తెలియజేశారు.

# రాజకీయ శిక్షణా తరగతులు జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/రామన్నపేట :** ఈ నెల 23, 24 తేదీల్లో రామన్నపేట మండల పరిధిలోని వెల్లంకి గ్రామంలో జరిగే సిపిఎం మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మండల నాయకులతో కలిసి శిక్షణా తరగతుల కరపత్రాన్ని ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ మండలంలో సిపిఎం నాయకత్వానికి సైద్ధాంతిక, రాజకీయ అవగాహన పెంచేందుకు 200 మందితో రెండు రోజులపాటు వెల్లంకి గ్రామంలో రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య, వనం ఉపేందర్ పాల్గొన్నారు.

# కెఎంపి హెల్పింగ్ హ్యాండ్స్ సాయం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామ పంచాయతీ డిఎంకుంట గ్రామానికి చెందిన అందుగుల వెంకటయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. అతనికి భార్య, ఒక బాబు, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. నిరుపేద కుటుంబం కావడంతో పిల్లల భవిష్యత్తు కొరకు కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో వెంకటేష్ భార్య సౌజన్య పేరుమీద ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ చేసి, ఖర్చుల నిమిత్తం రూ. 10వేలు, 50 కేజీల బియ్యంను అందజేశారు. ఈకార్యక్రమంలో కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సభ్యులు ఏరుకొండ రాము, కూన భానుచందర్, విప్పలపల్లి జితేందర్‌యాదవ్, సైదులు, రవికుమార్, మల్లిఖార్జున్, లతీఫ్, యాదగిరి, పరమేష్, రఫి తదితరులు పాల్గొన్నారు.

# జెఇఇ మెయిన్స్‌లో 'జయ' విద్యార్థుల విజయ దుందుభి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** జెఇఇ మెయిన్స్ 2026 పరీక్షా ఫలితాలలో జయ జూనియర్ కళాశాలకు చెందిన 23 మంది విద్యార్థులు ఆల్ ఇండియా స్థాయిలో 90కు పైగా పర్సంటెజీలు సాధించి విజయ దుందుభి మోగించారు. జి శ్రీనిక 99.39, యం రితిన్‌శెట్టి 99.23, సిహెచ్ శివకుమార్ 99.09, యన్ సాయిరిత్విక్ 98.84, యస్‌కె నేహ 98.57, యస్ అషువర్ధన్ రెడ్డి 98.42, యండి హాదియ 96.96, జి వంశీ 96.09, జి హర్షిత 95.92, వి గౌతమ్ కుమార్ 95.71, డి సిరి 95.39, బి నవనీత 94.07, యం హర్షిత 93.95, యం నవ్యశ్రీ 93.91, ఆర్ మేఘరాజ్ 93.61, వై హరీనషర్మ 92.48, యన్ హరిని 91.92, జి మనోవర్షిత 91.9, బి జ్ఞానసాయి 91.5, పి అభినవ్ రెడ్డి 90.95, ఎ నాగనక్షత్ర 90.63, కె స్లేష్మ 99.01, సిహెచ్ తరుణ్‌తేజ్ 90.02 లు సాధించారు. జెఇఇ మెయిన్‌లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్, డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతిలు అభినందించారు. ఈ విజయానికి కారకులైన అధ్యాపక బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బాల్యవివాహాల నివారణపై దృష్టి



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** తిరుమలగిరి సాగర్ మండల పరిధిలో మండల స్థాయి కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులైన ఎంఈఓ,తహసీల్దార్, ఎంపీడీవో,డిప్యూటీ తహసీల్దార్,ఎస్ఐ తదితరులు పాల్గొని బాల్యవివాహాలు,అక్రమ దత్తతలు,సేవ్ ది గర్ల్ చైల్డ్,సైబర్ బుల్లీయింగ్ వంటి సామాజిక సమస్యలపై సమగ్రంగా చర్చించారు.ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాలికలకు,21 సంవత్సరాల లోపు బాలురకు వివాహం జరిపితే అది బాల్యవివాహంగా పరిగణించబడుతుందని స్పష్టం చేశారు. బాల్యవివాహాలకు సహకరించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ వీర శేఖర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో భిక్షంరాజు,డిప్యూటీ తహసీల్దార్ నాగమణి,ఎంఈఓ శ్రీనివాసులు, ఎస్ఐ వీర శేఖర్,సీసీ శేఖర్, అంగన్వాడి సూపర్వైజర్లు విజయలక్ష్మి,యాదమ్మ,శృతి తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌కు కల్లూరి జన్మదిన శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/యాదాద్రి :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఆలేరు నియోజకవర్గంలో పండుగలా నిర్వహించారు. మంగళవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి నియోజకవర్గ ముఖ్య నేతలతో కలిసి ఎర్రవెల్లి ఫామ్ హౌస్లో కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



కల్లూరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కల్లూరి రామచంద్రారెడ్డి స్వయంగా బ్యాట్ పట్టి పోటీలను ప్రారంభించి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. మొదటి బహుమతి రూ.10 వేలు, రెండవ బహుమతి రూ.5 వేలు, మూడో బహుమతి రూ.2500 బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్లూరి రామ చంద్ర రెడ్డి బహుమతిగా క్రీడాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్, మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పులగౌని వెంకటేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ గుదే బాల నరసయ్య, భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుశంగల సత్యనారాయణ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి తైక్వాండో విజేతలకు సన్మానం

**ప్రజాపక్షం/నాంపల్లి:** విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ, చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని చండూరు మున్సిపాలిటీ చైర్మన్,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో ఈనెల 15న నిర్వహించిన సీఎం కప్ జిల్లాస్థాయి తైక్వాండో పోటీలలో నాంపల్లి గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు.ఈ పోటీలలో పి.అకిరా నందన్ (7వ తరగతి) రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక కాగా, వి. సాత్విక (7వ తరగతి) సిల్వర్ మెడల్,ఎం.ఓలివ్ శ్రేష్ఠ (7వ తరగతి) బ్రాంజ్ మెడల్, ఏ. గిరిజ (6వ తరగతి) బ్రాంజ్ మెడల్ సాధించారు.విజేతలకు అభినందనలు తెలియజేసేందుకు మంగళవారం నాంపల్లిలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సన్మా న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మెడల్స్ అంద జేసి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు సరికొండ వెంకన్న,కర్నాటి నాగరాజు,ప్రిన్సిపల్స్ సామల వెంకటేశం,చిలుకూరి రామేశ్వరి,తైక్వాండో కోచ్ నాగిళ్ల రమేష్ పాల్గొన్నారు.





# సిఎం కప్ జిల్లా స్థాయి కరాటే పోటీలకు క్రీడాకారుల ఎంపిక

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సిఎం కప్ 2026 జిల్లా స్థాయి కరాటే పోటీలకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదనంలో మంగళవారం క్రీడాకారులను ఎంపిక చేశారు. జిల్లా క్రీడల అధికారి వెంకట్ రెడ్డి, ఎస్‌జిఎఫ్ఐ జిల్లా సెక్రటరీ కిరణ్ కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ఎంపిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ వయస్సు ప్రాతిపదికన కెటగిరిలుగా విభజించి బాలబాలికలను ఎంపిక చేశారు. ఈనెల 22, 23 తేదీలలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో జరగనున్న రాష్ట్రస్థాయి సిఎం కప్ 2026లో ఎంపికైన క్రీడాకారులు ఆడనున్నారు. ఈ కార్యక్రమంలో కరాటే జూడో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సయ్యద్, ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ తహెర్‌పాషా, కరాటే మాస్టర్లు రియాజ్, మాదవి లత, ఉపేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అఖండ జ్యోతికి ఘన స్వాగతం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ యాదగిరి భవనం నుండి బయలుదేరిన 32వ అఖండ జ్యోతి పాదయాత్ర మంగళవారం బీబీనగర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి ప్రణీత పింగళి రెడ్డి, గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రథయాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాదయాత్ర ఉపాధ్యక్షులు కాసుల సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో రథయాత్రను ఊరేగింపుగా తీసుకెళ్లి చిన్నరావుల పెల్లి గ్రామ రామలింగేశ్వర స్వామి భజన మండలి ఆధ్వర్యంలో భక్తి కీర్తనలు ఆలపించారు. అనంతరం బాంబినో పరిశ్రమ యాజమాన్యం ఏర్పాటు చేసిన అల్పాహార విందును రథయాత్ర బృందానికి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోలి నరసింహారెడ్డి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మంగ అశోక్, ఆకుల రాజ్యలక్ష్మి , రోడ్డ జమున, మంగ అశోక్, నెల్లుట్ల శ్రీశైలం, నాయకులు బండ రాగమే గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

# లివింగ్ రిలేటెడ్ కిడ్నీ ట్రాన్స్పరెంట్

**ప్రజాపక్షం/దేవరకొండ;** అరుదైన ఆపరేషన్ చేసి యువకుడి ప్రాణాలు కాపాడిన మలక్‌పేట యశోద ఆసుపత్రి వైద్య బృందం దేవరకొండలో మంగళవారం విలేకరుల సమావేశం పట్టణంలోని యాదవ భవన్‌లో ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా యశోద ఆసుపత్రి డాక్టర్లు మాట్లాడుతూ నల్గొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలానికి చెందిన 30 ఏళ్ల యువకుడు గత సంవత్సరం యశోద ఆసుపత్రి, మలక్‌పేట కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స కోసం చేరాడు. దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధితో బాధపడుతున్న ఆయనకు పూర్తి వైద్య పరీక్షలు ల్యాబ్ పరిశీలకుడు డోనర్ అనుకూలత పరీక్షలు నిర్వహించి అనంతరం తల్లి డొనర్‌గా ఏబిఓ కంపాటబుల్ లివింగ్ రిలేటేడ్ రీనల్ ట్రాన్స్ప్లాంట్ చేయాలని వైద్యులు నిర్ణయించారు. కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సల డా. సూర్యప్రకాష్ నేతృత్వంలో డా. కాశీనాథం, డా. యశస్వీరెడ్డి ల బృందం విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో డా. చేతన్, డా. యశస్వినిరెడ్డి, యశోద ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు





## నాణ్యతతో పంచాయతీ భవనాలను నిర్మించాలి

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; మండల పరిధిలోని కొర్ర తండాలో నిర్మిస్తున్న నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు మంగళవారం పంచాయతీ రాజ్ డిఈ లింగారెడ్డి, ఏఈ ఇందిరలు పరిశీలించారు. భవన నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అన్ని మౌలిక సదుపాయాలతో నాణ్యతగా నిర్మించాలని అన్నారు. ఈకార్యక్రమంలో కొర్రతండా సర్పంచ్ కొర్ర బుజ్జి లక్ష్మణ్‌నాయక్, మాజీ సర్పంచ్ కొర్ర లచ్చిరాంనాయక్, ఉప సర్పంచ్ కొర్ర నాగరాజునాయక్, వార్డు సభ్యులు కేతావత్ పద్మ వశ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వపరిపాలన దినోత్సవం



ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌గా విజ్ఞానా చారి, ఎంఎల్ఓగా మత్స్యగిరి, డిఈవోగా భానుతేజ, విద్యాశాఖ మంత్రిగా ప్రణవ్‌సాయి, ప్రధానోపాధ్యాయులుగా కార్తీక్‌లు వ్యవహరించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌసుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా, అధికారులుగా చాలా బాధ్యతగా విధులు నిర్వహించడం అభినందనీయం అని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో పిల్లి రేణుక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కంబాలపల్లి ప్రజలు



ప్రజాపక్షం/దేవరకొండ; తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కార్యసాధకుడని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్ఎ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో చందంపేట మండలం పాత కంబాలపల్లి గ్రామానికి చెందిన 50 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి మాజీ ఎంఎల్ఎ రవీంద్రకుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు లోక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీ

ప్రజాపక్షం/వలిగొండ : వలిగొండ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు నేడు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తారని వలిగొండ తహసీల్దార్ దశరథ తెలిపారు.

## ప్రశాంత జీవితానికి దైవ చింతన ఎంతో ముఖ్యం



ప్రజాపక్షం/హాలియా: నిత్యం ఎన్నో సమస్యలతో జీవితాన్ని ప్రారంభించే మనుషులు కాసేపైన దైవచింతన కల్పించుకొని దైవభక్తి ముందుకు నడిస్తే ఎంతో ప్రశాంతమైన జీవితం గడుపొచ్చని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని పేరూరు గ్రామంలో శివరాత్రి సందర్భంగా నిర్వహిస్తున్న ఉత్సవాలలో పాల్గొని దైవ దర్శనం చేసుకొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పేరూరు దేవాలయ కమిటీ చైర్మన్ రిక్కల కొండారెడ్డి ఆలయంలో నెలకొన్న కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్,మార్కెట్ చైర్మన్‌లు తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,అంకతి సత్యం,మార్కెట్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్,మిల్లర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## జెఇఇ ఫలితాల్లో సత్తా చాటిన కెఎల్ఎన్ విద్యార్థులు



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: జేఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో పట్టణంలోని కేఎల్ఎన్ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బికుమళ్ల కిరణ్‌కుమార్ మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మక పరీక్షలో పి.శ్రీవల్లి 95.86, సీహెచ్.మౌనిక 95.48, ఆస్మా 91.48, ఐచ్ఛిక 90.5, కె.శివచరణ్ 90.5 పర్సంటైల్ సాధించడం ఆదర్శనీయమన్నారు. జేఈఈ, నీట్, ఎప్‌సెట్ తదితర పరీక్షల్లో ఏటేటా ఉత్తమ ర్యాంకులు సాధించడం సమిష్టి కృషి ఫలితమేనన్నారు. అనంతరం తల్లిదండ్రుల సమయంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. కళాశాల డైరెక్టర్లు హన్మంతరెడ్డి, పీఎల్ ఎన్.రెడ్డి, నరేందర్‌రెడ్డి, చైతన్య పాల్గొన్నారు.

## ఎఐఎస్ఎఫ్ నల్లగొండ జిల్లా జాయింట్ సెక్రటరీగా బాసవాడ శైలజ



ప్రజాపక్షం/వలిగొండ : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దుప్పల్లి గ్రామానికి చెందిన బాసవాడ శైలజ తన చదువు కోసం నల్లగొండ జిల్లా దేవరకొండలో ఎంకెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎ చదువుతూ దేవరకొండలో ఏఐఎస్ఎఫ్ ఉద్యమాలకు ఆకర్షితులై ఏఐఎస్ఎఫ్‌లో చేరి నిన్న హాలియా పట్టణంలో జరిగిన ఏఐఎస్ఎఫ్ జిల్లా 24వ మహాసభలో నల్లగొండ జిల్లా జాయింట్ సెక్రెటరీగా జిల్లా గరుసు కన్వీనర్‌గా ఎన్నిక అవడం జరిగింది. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి ధన్యవాదములు తెలియజేసింది. అలాగే మునుముందు ఏఐఎస్ఎఫ్ బలోపేతానికి జిల్లాలో తనవంతు సహకారం చేస్తూ బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని ఆమె అన్నారు. శైలజ ఎన్నిక పట్ల వలిగొండ మండల సిపిఐ హర్షం వ్యక్తం చేసింది.



## వాసవి క్లబ్స్ అన్నదానం

ప్రజాపక్షం/నకిరేకల్ : వాసవి క్లబ్,వాసవి కపుల్స్,వాసవి వనిత ఆధ్వర్యంలో బ్రహ్మదేవర గోపయ్య అనసూయమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు బ్రహ్మదేవర రామ్మోహన్ అనిత సహకారంతో నకిరేకల్ పట్టణంలో అమావాస్య సందర్భంగా అన్నదానం నిర్వహించారు.కార్యక్రమంలో గజ్జల రామకృష్ణ, ఉప్పల వెంకటరమణ,దేవరశెట్టి సత్యనారాయణ,కందగట్ల శ్వేత,కోటగిరి శ్రీనువాస్,బ్రహ్మదేవర వేణు,గుండా స్రవంతి,కందగట్ల పవన్, వాడకట్టు సంతోష్, శ్రీకాకోళ్ళ హైమావతి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

### వేములవాడ మున్సిపాలిటీ కైవసం పట్ల హర్షం

ప్రజాపక్షం/నకిరేకల్ : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకోవడం పట్ల తనకు ఆనందంగా ఉందని వేములవాడ మున్సిపాలిటీ ఎన్నికల కోఆర్డినేటర్,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పేర్కొన్నారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సారధ్యంలో మునిసిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ శేఖర్ ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/బొమ్మలరామారం : మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ని ఆయన ప్రారంభించారు. గెలుపొందిన టీంకు మొదటి బహుమతిగా రూ.10 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, స్థానిక సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్, మాజీ ఎంపీపీ సుధీర్ రెడ్డి, బాల నరసింహ, బోనం కూర మల్లేశం, బీరప్ప, రాజు యాదవ్, నవీన్ గౌడ్, మహేష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రేమ కోసం గడ్డి మందు తాగిన ప్రేమజంట మృతి



ప్రజాపక్షం/మోటకొండూర్ : ప్రేమను జయించలేక తల్లిదండ్రులను ఎదురించలేక తేర్యాలకు చెందిన ఓ ప్రేమ జంట గత వారం రోజుల క్రితం దామరచర్ల మండలంలోని రాళ్ళవాగు తండా సమీపంలో గడ్డి మందు తాగి ఆత్మహత్య యత్నం చేయగా వారం రోజులుగా మృత్యువుతో పోరాడి ప్రియుడు వరికుప్పల రాకేష్ శనివారం మృతి చెందగా, ఒర్సు సౌమ్య మంగళవారం మృతి చెందినదని నిమ్స్ వైద్యులు ధృవీకరించారు. విద్యా బుద్ధులు నేర్చుకొని ఉన్నత చదువులు చదవి జీవితంలో స్థిరపడి వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉండాల్సిన యువత ప్రేమల పేరుతో యుక్త వయస్సులో అడ్డమైన గడ్డిమందుతాగి అర్ధాంతరంగా తనువులు చాలిస్తూ తల్లిదండ్రులకు కడుపు కోతకు పాల్పడుతున్నారని పలువురు ఆవేదన చెందుతున్నారు. మృతుల తల్లిదండ్రుల రోదనలు పలువురి కంటతడి పెట్టించాయి.

## కొబ్బరికాయల వేలం పాటలు

ప్రజాపక్షం/నాంపల్లి: నాంపల్లి మండలం తుంగపాడ్ గౌరారం గ్రామ శివారులో పర్వత శిఖరంపై వెలసిన శ్రీ చలిదోన లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 26 నుంచి మార్చి 3 వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వట్టికోటి రవి తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 18న మధ్యాహ్నం 2 గంటలకు ఆలయ ప్రాంగణంలో కొబ్బరికాయల వేలం పాటలు నిర్వహించనున్నట్లు చెప్పారు. వేలం పాటలకు హాజరయ్యే వారు రూ.10వేలు డిపాజిట్ చెల్లించి రసీదు పొందాలి.వేలం దక్కించుకున్న వారికి ఫిబ్రవరి 22న నుంచి ఫిబ్రవరి 2, 2027 వరకు ఒక సంవత్సరం పాటు ఆలయ ఆవరణలో కొబ్బరికాయల విక్రయ హక్కు కల్పించబడుతుంది. దేవాదాయ శాఖ అధికారులు,ధర్మకర్తలు,ఆలయ పూజారులు పాల్గొన్నారు.

## డపగడపకు మున్సిపాలిటీ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : పోచంపల్లి మున్సిపాలిటీ చైర్మన్‌గా ఎన్నికైన మరుసటి రోజు నుంచే తన 12వ వార్డులోనే కాకుండా అన్ని వార్డులలో ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలను తెలుసుకునేందుకు గడపగడపకు తిరుగుతూ తన మార్కు పాలన చూపిస్తున్నారు చైర్మన్ తడక వెంకటేశ్వర్లు. వార్డు కౌన్సిలర్‌గా గెలిపించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలుపుతూనే ప్రతి ఒక్కరిని పలకరిస్తూ ఎదుర్కొంటున్న సమస్యల లిస్టును రాసుకొని పరిష్కరించేందుకు ప్రణాళికలు వేస్తున్నారు. ఎనిమిదో వార్డు కౌన్సిలర్ దేవరాయకుమార్, యువ నాయకులు తడక గౌరీ శంకర్, భక్తాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ భోగ కుమార్, దేవరాయ పుష్పకుమార్, గంజి యుగంధర్, ఆడెపు అరవింద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన వెంట ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాపక్షం/నకిరేకల్ : నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంగం సాయి సురేష్ జ్ఞాపకార్థం తల్లి రమాదేవి సహకారంతో మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్, కోశాధికారి అండెం వెంకన్న,వృద్ధాశ్రమం ట్రస్ట్ కార్యదర్శి ఎల్లపు రెడ్డి యాదగిరి రెడ్డి,క్లబ్ సభ్యులు దుస్స సత్యనారాయణ,బెలిదే యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కోదాడ:** తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు, బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను మంగళవారం కోదాడ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎస్కె నయాం, కందుల చంద్రశేఖర్, చీమ నరేష్, కుక్కడపు బాబు, తుమ్మలపల్లి బాస్కర్ పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/మునగాల:** జననేత కెసిఆర్ 72వ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సుంకర అజయ్‌కుమార్, కందిబండ సత్యనారాయణ, కోల ఉపేందర్ రావు, రాజమోహన్‌రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండలంలోని పొనుగోడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామ్ సైదులు, మాజీ ఉప సర్పంచ్ సజ్జల ఆదిరెడ్డి, చందా సైదిరెడ్డి, బిల్లా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/చివ్వెంల :** మండల కేంద్రంలో కెసిఆర్ జన్మదిన వేడకలు మాజీ సర్పంచ్ జూలకంటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏర్పుల కళ్యాణి నగేష్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/అర్వపల్లి :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్ గౌడ్, మాజీ జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** తుంగతుర్తి మండల భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, గుండగాని రాములు గౌడ్, దొంగరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/త్రిపురారం :** మండల కేంద్రంలో ప్రధాన సెంటరులో మాజీ సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలను







స్థానిక సర్పంచ్ బైర్యం లక్ష్మి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మంగళవారంవివిధ గ్రామాల నుంచి పార్టీ కార్యకర్తలు నాయకులు తరలివచ్చి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. గ్రామ పార్టీ అధ్యక్షులు జంగల్ శ్రీనివాస్ ,పెద్ద దేవులపల్లి సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని వాసాలమర్రి గ్రామంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, కేసిఆర్ జన్మదినోత్సవం పురస్కరించుకొని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాల్ నర్సయ్య, బిఆర్ఎస్వీ అధ్యక్షులు కలకొండ వెంకటాచారి, యూత్ వైస్ ప్రెసిడెంట్ కొండ రాజశేఖర్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/రామన్నపేట :** కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని ఇంద్ర పాల్ నగర్ గ్రామంలో శివగల్ల మల్లయ్య సహకారంతో 4 అంగన్వాడీ పాఠశాలలలో సుమారు 40మంది విద్యార్థులకు పలకలు, మ్యాట్‌లు సర్పంచ్ గర్దాస్ విక్రమ్ అందజేశారు. అనంతరం రామన్నపేటలో జరిగిన కేక్ కటింగ్‌లో పాల్గొని, ప్రభుత్వఆసుపత్రి లో రోగులకు పండ్లు పంపిణి చేశారు. వార్డ్ మెంబెర్లు వరికుప్పల స్వామి, యువనాయకులు గణేష్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భువనగిరి :** బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి, భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో నాయకులు అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, పట్టణ అధ్యక్షులు ఏవీ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు సుభాష్ సెంటర్ వద్ద కేక్ కట్ చేయడం జరిగింది. అలాగే ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,సర్పంచ్ బీసు ధనలక్ష్మి ,మాజీ ఎంపిటిసి యాస కవిత పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కార్యసాధకుడు కేసీఆర్ అని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ మాజీ ఛైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ, అన్నభీమోజు నాగార్జునచారి పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/మోతె :** మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శీలం సైదులు అధ్యక్షతన జరిగిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 72వ పుట్టిన రోజు వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండాల గంగులు, మూడు కృష్ణ, శ్యామ్‌లేటి కోటేష్, శంకర్ నాయక్, మద్ది మధుసూదన్ రెడ్డి, సతీష్, పిట్టల నగేష్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు సీత వెంకటేశం పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/బీబీనగర్ :** తెలంగాణ ఉద్యమ నేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదినం పురస్కరించుకొని బీబీనగర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్, మండల



పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** తెలంగాణ తొలి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి అరటిపండ్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమావత్ దస్రునాయక్, మాజీ రైబసా అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, సర్పంచ్‌లు రమావత్ తులసిరాంనాయక్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/దేవరకొండ;** తెలంగాణ స్వరాష్ట్ర కల సాధకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం పట్టణంలోని బస్టాండ్ వద్ద పార్టీ శ్రేణులతో కలిసి మాజీ ఎంఎల్‌ఏ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ కేక్ కట్ చేసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** మాజీ సిఎం, బిఆర్ఎస్ అధ్యక్షులు కెసిఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ కుమార్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నలగొండ టౌన్:** డిల్లీ కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని,సాధించిన పోరాట యోధుడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అని నల్లగొండ మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కెసిఆర్ 72 వ జన్మదిన సందర్భంగా నల్లగొండ పట్టణంలోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించి ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానుల మధ్య కేక్ కట్ వేడుకలు జరుపుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, చీరా పంకజ్ యాదవ,రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్,రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి,మాలే శరణ్య రెడ్డి, రేగట్టె మల్లికార్జున రెడ్డి,మందడి సైదిరెడ్డి ఉన్నారు.



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ :**తెలంగాణ రాష్ట్ర సాధకుడు తొలి ముఖ్యమంత్రి (మాజీ)కెసిఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచాలు పేల్చి ఘనంగా జరిపారు. ఈకార్యక్రమంలో యల్లాపురం సర్పంచ్ రావులపాటి రాజు, మండల సీనియర్ నాయకులు నాగేండ్ల వెంకట రెడ్డి,ప్రధాన కార్యదర్శి పోతుగంటి తిరుమల్ పాల్గొన్నారు.

# సిఎం కప్ రాష్ట్ర స్థాయికి కోదాడ క్రీడాకారుల ఎంపిక

**ప్రజాపక్షం/కోదాడ:** సూర్యాపేటలోని ఎస్వి కళాశాలలో నిర్వహించిన సిఎం కప్ రాష్ట్ర స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ ఎంపికల పోటీలలో కోదాడకు చెందిన క్రీడాకారులు ప్రతిభ చాటారు. కోదాడలోని ఇఆర్ఎస్ బ్యాడ్మింటన్ అకాడమిలో శిక్షణ పొందుతున్న పలువురు క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోచ్‌లు ఫాజిల్ (లల్లు), నిసార్ (టిల్లు చాంప్‌స్పోర్ట్స్) లు తెలిపారు. జూనియర్, సబ్ జూనియర్ విభాగాల్లో గౌతమ్, సంతోష్, అనస్, ఆరీజ్, రక్షిత్, జాన్‌బాష రాష్ట్రస్థాయి సిఎం కప్ పోటీలకు అర్హత సాధించారు. ఎంపికైన క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ బహుమతులు అందజేసి అభినందించారు. ఈ క్రీడాకారులు ఈనెల 21 నుంచి 23 వరకు హైద్రాబాద్‌లోని గచ్చబౌలి స్టేడియంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సిఎం కప్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

ప్రజాపక్షం/సూర్యాపేట : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సోమవారం స్థానిక జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో జిల్లాస్థాయి జూనియర్, సీనియర్ స్థాయిలో జరిగిన సిఎం కప్పు పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని, పాఠశాల స్థాయిలో, కళాశాల స్థాయిలో విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. ఈనెల 20 నుండి హైదరాబాద్‌లో జరుగు రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా సూర్యాపేట జిల్లా విద్యార్థులు మొదటి స్థానం సాధించి జిల్లాకు అలాగే పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. వాలీబాల్ జూనియర్స్‌లో బాయ్స్ అండ్ గర్ల్స్, సీనియిర్ స్థాయిలో కబడ్డీ మెన్స్ అండ్ ఉమెన్స్, కోకో జూనియర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్, అథ్లెటిక్స్‌లో సబ్



జూనియర్, జూనియర్, సీనియర్, బాస్కెట్ బాల్ జూనియర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్, చెస్ సబ్ జూనియర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్, క్యారమ్ సీనియర్ మెన్స్ అండ్ ఉమెన్స్, బ్యాడ్మింటన్ సబ్ జూనియర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్, బేస్ బాల్, జూడో, టైక్వాండో పోటీల్లో గెలుపొందిన వారికి కలెక్టర్ బహుమతులను అందజేశారు. సూర్యాపేట ఆర్‌డిఓ వేణుమాధవ్, జిల్లా స్పోర్ట్స్ అండ్ యువజన సంక్షేమ అధికారి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# 10వ వార్డు కౌన్సిలర్‌కు సన్మానం

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీ 10వ వార్డు లో విజయం సాధించిన కాంగ్రేస్ పార్టీ కౌన్సిలర్ కటకం రమేష్‌ను మంగళవారం సిపిఐ చండూరు మండల కార్యదర్శి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చండూరు మండల సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు, మండల పార్టీ కార్యవర్గ సభ్యుడు దోటి వెంకన్న , ప్రజాపక్షం చండూరు రిపోర్టర్ కర్నాటి వెంకటేశం , తలారి ముత్తయ్య, లింగస్వామి పాల్గొన్నారు.



# వేగంగా ప్రాజెక్టుల భూసేకరణ పనులు



నల్లగొండ జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ సూచించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ,ఇరిగేషన్ ఎస్‌డీఎస్,ఆర్‌ఆర్ ల్యాండ్ అక్విజిషన్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో చేపట్టిన అన్ని సాగునీటి ప్రాజెక్టుల,లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిని విభాగాల వారీగా పరిశీలించి, భూసేకరణ, పునరావాసం (ఆర్‌ఆర్),పరిహారం చెల్లింపులు వంటి అంశాల్లో పెండింగ్ విషయాలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం లేకుండా నిబంధనల ప్రకారం రైతులకు పరిహారం చెల్లించాలని స్పష్టం చేశారు.ప్రాజెక్టులు పూర్తికావడం ద్వారా వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందని,రైతులకు లబ్ధి చేకూరేలా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు.జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతం కావాలంటే సమన్వయం మరియు బాధ్యతాయుత వైఖరి అవసరమని తెలిపారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె శ్రీనివా స్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,ఆర్‌డిఓలు స్పెషల్ కలెక్టర్లు, తహసీదారులు,ఇరిగేషన్ అధికారులు ఉన్నారు.

**ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి**

ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్‌లో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి బి.సుదర్శన్ రెడ్డి ఓటరు జాబితా సవరణలో భాగంగా స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్‌పై హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు,ఈఆర్‌ఓలు ఏఈఆర్‌ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్‌అనంతరం జిల్లా కలెక్టర్ ఈఆర్‌ఓలు,ఏఈఆర్‌ఓలతో ఇదే అంశంపై సమీక్షించారు.రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,ఇంచార్జ్ డిఆర్‌ఓ వై.అశోక్ రెడ్డి,ఆర్‌డిఓలు శ్రీదేవి,రమణారెడ్డి,స్పెషల్ ఈఆర్‌ఓ వెంకటేశ్వర్లు,నల్లగొండ తహసిల్దార్ పరుశురాం హాజరయ్యారు.

# తెలంగాణ జాతిపిత కెసిఆర్





**ప్రజాపక్షం/డిండి;** జాతిపిత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు డిండి పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్‌నాయక్ కేక్ కట్ చేసి కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డిండి మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు, మాజీ జెడ్పిటిసి రాఘవ చారి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చింతలపాలెం** : మండల కేంద్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మధిర సత్యనారాయణ రెడ్డి, మోర్తాల వెంకటరెడ్డి, కందుల రామకోటిరెడ్డి, పోలినేడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మునగాల:** స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా 12 ఏళ్లు శాంతియుత మార్గంలో అలుపెరగని పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కెసిఆర్ అని మాజీ సర్పంచ్ కొప్పుల వీరమ్మ, వేనేపల్లి రమేష్‌బాబులు అన్నారు. మంగళవారం రాత్రి మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో కెసిఆర్ 72వ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు పంచిపెట్టారు.



**ప్రజాపక్షం/నకిరేకల్ :** బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, మాజీ పిఏసీఎస్ చైర్మన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత, తెలంగాణ ఆత్మ గౌరవానికి ప్రతీక, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినోత్సవ వేడుకలను బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నల్లబండగూడెం సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చింతా కవిత రాదారెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వలిగొండ :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 72వ జన్మదిన వేడుకలను ఘనంగా వలిగొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫోటోః 17 యాదాద్రి 21

తుర్కపల్లిలో కేసీఆర్ జన్మదిన వేడుక

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండల కేంద్రంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.





**ప్రజాపక్షం/నాంపల్లి:** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పిలుపుమేరకు మంగళవారం నాంపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు.

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆబిద్ నగర్‌లో మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను సర్పంచ్ నాయిని అమరావతి రాంచంద్రారెడ్డి ఆధ్వర్యంలో కెక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.



**ప్రజాపక్షం/గుండాల;** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా మంగళవారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎండి. ఖలీల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రభుత్వ వైద్య శాలలో పేషెంట్లకు పండ్లు పంపిణి చేసి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులను అందజేశారు. ఈకార్యక్రమంలో మందడి రామకృష్ణారెడ్డి, గడ్డమీది పాండరి, గిరికత్తుల శ్రీనివాస్, పాచిళ్ల సర్పంచ్ మహేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/హాలియా:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను హాలియాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మంగళవారం హాలియాలోని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ నివాసంలో పార్టీ కార్యకర్తలతో కెసిఆర్ జన్మదిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు,సురభి రాంబాబు, వడ్డే సతీష్ రెడ్డి,వర్ర వెంకటరెడ్డి,వర్ర భవాని,రవి నాయక్,కడమంచి శ్రీనివాస్,సైదాచారి,వెంకటేశ్వర్లు,సైదులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నకిరేకల్ :**తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మెయిన్ సెంటర్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం లయన్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి, మాజీ ఎంపీపీ సూదిని నరేందర్ రెడ్డి, బిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్ పాల్గొన్నారు.

